# అభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

## ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



**మిర్యాలగూడ ఆగష్టు 04 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇచ్చి ఇప్పటికే ఎన్నో విధాలుగా ప్రోత్సహించిందని పెండింగ్ అభివృద్ధి పనుల పూర్తికి తగిన సహకారం అందించాలని కోరుతూ మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి తారక రామారావును ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శుక్రవారం అసెంబ్లీ లాబీ లో కలిసి విన్నవించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై వివరించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం,లబ్ధిదారుల ఎంపిక ఇప్పటికే 90 శాతం పూర్తయిందని అదే విధంగా పట్టణంలోని ప్రధాన రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని ప్రధాన కూడళ్లు, సెంట్రల్ లైటింగ్,వంటి పలు పనులు చేపట్టవలసి ఉంది తెలిపారు. ఎన్ హెచ్ -165, అద్దంకి- నార్కట్ పల్లి రహదారి లింకేజీ పనులు పెద్ద యెత్తున్న చేపట్ట వలిసిన ఉందని చెప్పారు. ఇందుకు మంత్రి కేటీ ఆర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి ఉన్నారు.


# మనం
# నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం । 5 । ఆగష్టు । 2023 । పేజీలు : 6


# హరితహారం కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి



**భువనగిరి, ఆగస్టు 4 (మనం న్యూస్):** తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని జిల్లా అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన జిల్లాలో జరుగుతున్న హరితహారం కార్యక్రమాలను జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో హరితహారం ద్వారా 21 లక్షల 88 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందని, ఇందులో 8 లక్షల 75 వేల మొక్కలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా, 2 లక్షల మొక్కలు జిల్లా అటవీ శాఖ ద్వారా, 3 లక్షల మొక్కలు 6 మున్సిపాలిటీల ద్వారా, మిగిలినవి వివిధ శాఖల ద్వారా నిర్దేశించడం జరిగిందని, ఇప్పటి వరకు 15 లక్షల 4 వేల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. మిగతా లక్ష్యాన్ని వేగంగా సాధించాలని, గుంతలు తీసే పని పూర్తి చేసి త్వరగా ప్లాంటేషన్ పూర్తి చేయాలని, ఇజిఎస్, నాన్ ఇజిఎస్ పనుల క్రింద కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్లాంటేషన్, జియోట్యాగింగ్, క్షేత్ర స్థాయి పరిశీలన ముఖ్యమని, జిల్లా అధికారుల నుండి గ్రామ పంచాయితీ స్థాయి వరకు వివిధ దశలలో పనులు సమన్వయపరచుకొని మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని, నాటిన మొక్కలకు రక్షణ ముఖ్యమని తెలిపారు. గృహ అవసరాలకు సంబంధించి పంపిణీ చేసిన మొక్కలు నాటుకున్న వివరాలు, మొక్కల పరిస్థితిపై డోర్ టూ డోర్ పరిశీలన చేయాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు అందించాలని, జిల్లా, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో నాలుగు రోజులకోసారి అయినా మొక్కల సంరక్షణ పనులను పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి మండలానికి 5 చొప్పున కేటాయించిన బృహత్ పల్లె ప్రకృతి వనాలకు సంబంధించి 85 బృహత్ పల్లెప్రకృతి వనాలకు గాను 51 వనాలు పూర్తి అయ్యాయని, మిగతా వాటిని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్ పట్టణ ప్రకృతి వనాలకు సంబంధించి భువనగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో పూర్తి అయ్యాయని, మిగతా మున్సిపాలిటీలలో కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 421 గ్రామ పంచాయితీలు, 229 హ్యాబిటేషన్లలో ఏర్పాటు చేసిన 650 పల్లెప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణను పరిశీలిస్తుండాలని సూచించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయితీరాజ్ శాఖల ఆధ్వర్యంలో రోడ్లకిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. పండ్ల తోటల పెంపకానికి సంబంధించి 2023-24 సంవత్సరానికి జిల్లాలో 1410 ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 831 ఎకరాలు గుర్తించడం జరిగిందని, మిగతా లక్ష్యాన్ని కూడా గుర్తించి రిజిస్ట్రేషన్స్ పూర్తి చేయాలని, ఫీల్డ్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి. హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా వెనుకబడిన తరుగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ ఇది శ్యాంసుందర్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా గ్రౌండ్ వాటర్ డిడి జ్యోతికుమార్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నర్సింహ్మా, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, రోడ్లు భవనాల శాఖ ఎస్ఇ శంకరయ్య, పంచాయితీ రాజ్ శాఖ ఇఇ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

**-మొదటి రోజు 10 దరఖాస్తులు రాక**
**-ఈనెల 18 వరకు దరఖాస్తు స్వీకరణ ఉంటుంది**
**-ఈనెల 21న లక్ష్మీ గార్డెన్లో ఎంపిక**
**ఎక్సైజ్ సూపరిండెంట్ సంతోష్ బాబు**




**నల్గొండ - ఆగస్టు (మనం ప్రతినిధి ) :** తెలంగాణ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ శుక్రవారం విడుదల చేసిందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్ బాబు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2023-25 లైసెన్స్ సంవత్సరానికి గాను నల్గొండ జిల్లా 155 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కె టాయించేందుకు దరఖాస్తులు ఆహ్వానించుటకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. దరఖాస్తారులకు ఈనెల 18 వరకు గడువు ఉంటుందని దరఖాస్తు స్వీకరణకు మూడు సర్కిల్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం రామగిరి నల్గొండ. 2. ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నల్గొండ రామనగర్ కె ంద్రీయ విద్యాలయం వద్ద,3, కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ తెలంగాణ కార్యాలయం నాంపల్లి హైదరాబాద్ దరఖాస్తు కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తులను లాటరీ పద్ధతిని ఈనెల 21న పట్టణంలోని లక్ష్మీ గార్డెన్లో జిల్లా కలెక్టర్ ద్వారా మద్యం షాపుల ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 155 మద్యం షాపులు ఉండగా గౌడ సామాజిక వర్గానికి 34, ఎస్సి సామాజిక వర్గానికి 14. ఎ స్టి సామాజిక వర్గానికి 4. జనరల్ కేటగిరి 103 మద్యం షాపులు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఎక్సైజ్ స్టేషన్ నల్గొండ -40, ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ -22, ఎక్సైజ్ స్టేషన్ మిర్యాలగూడ -26, ఎక్సైజ్ స్టేషన్ నకిరేకల్ - 18, ఎక్సైజ్ స్టేషన్ చండూరు -14, ఎక్సైజ్ స్టేషన్ హాలియా -19, ఎక్సైజ్ స్టేషన్ నాంపల్లి -16 మద్యం షాపులు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు దారుడు జత చేయవలసిన ధృవపత్రాలు 2లక్షల డీడీ చలానా రూపంలో, మూడు కలర్ పాస్ ఫోటోలు, (అభ్యర్థి ఫోటో, అభ్యర్థి స్థానంలో లాటరీ నందు..

# రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృతపరచాలి

**- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 4 (మనం న్యూస్)** :జిల్లాలో రెడ్ క్రాస్ కార్యక్రమాలను విస్తృతపరచాలని యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ప్రతినిధి బృందం కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో తను పాల్గొంటానని, కార్యక్రమాలు చేసినప్పుడు తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, అట్టడుగు గ్రామీణ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహారెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ మహేందర్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా డైరెక్టర్లు శేక్.హమీద్ పాశ, కే ప్రభాకర్ రెడ్డి, రాంబాయమ్మ, ఎస్.ఎన్. చారి,రాజిరెడ్డి, మోత్కూరు మండల కార్యదర్శి మెట్టుమంగేష్ , ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్రెడ్డి , ఆత్మకూరు మండల అధ్యక్షుడు పి పూర్ణచందర్ రాజు, జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు బీసుమచ్చగిరి, శివ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు




**సూర్యాపేట, ఆగస్టు04(మనం న్యూస్):** గత నెల 27న సద్దల చెరువులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసును పట్టణ పోలీసులు చాకచక్యంగా చేధించారు. ఈఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ నాగభూషణం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని చింతల చెరువుకు చెందిన కంచి లింగరాజు, ఆత్మకూర్ మండలం ఇస్తాళపురం గ్రామానికి చెందిన

## కలుపు మందు పిచికారి చేసి చేతికి వచ్చిన పంటను నాశనం చేసిన వారిని శిక్షించాలి





**మాడుగులపల్లి ఆగస్టు 4 ( మనం న్యూస్ ) :**
కొడదల యాదయ్య తండ్రి లింగయ్య కు చెందిన సర్వే నెంబరు 484 లో గల రెండు ఎకరాల 30 గుంటల భూమిలో పెసర సేను వేయగా పూత పూసి కాయలు కాసి పంట చేతికొచ్చే సమయంలో పంటను నాశనం చేసిన ఆకతాయిలను శిక్షించాలని రైతు కుటుంబం కన్నీరు మున్నీరు అవుతూ పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ జిల్లా ఇందుగుల గ్రామానికి చెందిన కొడదల యాదయ్య తండ్రి లింగయ్య కు గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 484 లో గల రెండు ఎకరాల 30 గుంటల భూమి రైతు ఎన్నో ఏళ్లుగా మా తాతల కాలం నుండి మా పేరు పై ఉన్న భూమిని సేద్యం చేసుకుంటూ బ్రతికీడుస్తున్నామని,అట్టి భూమిపై కొందరు అక్రమార్కులు కన్నేసి మా నుండి దోచివేయాలని పథకం ప్రకారం గురువారము రాత్రి ఎవరూ లేని సమయంలో చేతికొచ్చిన పంటపై కలుపు మందు పిచికారి చేసి మా పంటను నాశనం చేశారని రైతు తన కుటుంబంతో సహా విలేకరుల ముందు గోడును వెళ్లబోచుకోవడం జరిగింది. దాదాపుగా ఒక లక్ష ఇరవై వేల మేర పంట నష్టం జరిగిందని, మాకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి పోలీసు వారు అక్రమార్కులపై చట్ట పరమైన చర్య తీసుకొని మాకు తగు న్యాయం చేయగలరని కోరుతున్నామని తెలిపారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి



**మాడుగుల పల్లి ఆగస్టు 3 ( మనం న్యూస్ ) :**
మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామ సర్పంచ్ అలుగుబెల్లి గోవిందరెడ్డి బి ఆర్ ఎస్ ముఖ్య శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ పూర్తి చేయాలంటూ సీఎం కేసీఆర్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. (ఆగస్టు3వ తేదీ) రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. రాష్ట్రంలో రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని పున: ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రగతి భవన్‌లో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు . తెలంగాణ రైతాంగ సంక్షేమం వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఎన్నికష్టాలొచ్చినా రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి వుంటామని స్పష్టం చేశారు.కేంద్రం తీసుకున్న నోట్లరద్దు నిర్ణయం వల్ల ఏర్పడిన మందగమనం, కరోనా వల్ల సంభవించిన ఆర్థిక సమస్యలు, ఎఫ్ఆర్బీఎం నిధులను విడుదలచేయకుండా కేంద్రం, తెలంగాణ పట్ల అనుసరించిన కక్షపూరిత చర్యలు, తదితర కారణాల వల్ల ఆర్థికలోటుతో ఇన్నాళు రైతు రుణమాఫీ కొంత ఆలస్యమైందని .ఇప్పటికే అందించిన రుణమాఫీ పోను మరో 19 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రైతులకు అందించాల్సి వుందని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పున: ప్రారంభించాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావును కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెలపదిహేనురోజుల్లో, సెప్టెంబర్ రెండో వారం వరకు, రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శర్మ, నల్లగంతుల సుధాకర్, నూకపంగా రామస్వామి, నకరికంటి శ్రీను, నూకపంగా సోమయ్య , నగరికంటి వెంకన్న, బొంగర్ల సుధాకర్ , నకరికంటి నాగేష్ , నకరికంటి వేణు, నాగుల్, మల్లేష్, శ్యామ్, తదితరులు పాల్గొని పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.

## చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వయోవృద్ధులకు కార్యాలయం ఏర్పాటు



**బీబీనగర్:**

**ఆగస్టు4, (మనం న్యూస్):**
మండలంలోని కొండమడుగు గ్రామంలోని వయోవృద్ధులకు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యాలయాన్ని శు క్రవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం లతారాజేష్ బాబు, ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణిగోపాల్ గౌడ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**అడవిదేవులపల్లి, ఆగస్టు 4, (మనం న్యూస్ ):**
రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలనకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో అడవిదేవులపల్లి మండల పరిధిలో ఉన్నపోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ చెన్నయ్య శుక్రవారం పరిశీలించినారు. అదేవిదంగా మండలకేంద్ర పరిధిలోని నడిగడ్డ గ్రామపంచాయతీలో నూతనంగా ప్రతిపాది%శీ%చిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి పరిశీలనకు వచ్చినట్లు వారు తెలిపారు. ఆయన వెంట ఆర్. ఐ రామకృష్ణ , రెవెన్యూ అధికారులు,బిఎల్ఓ లు ఉన్నారు.

## మా సేవలను గుర్తించి మాకు న్యాయం చేయాలి... సెకండ్ ఏఎన్ఎం సైదమ్మ



**వేములపల్లి ఆగస్ట్ ఫోర్త్( మనం న్యూస్ ):** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్య శాఖలో పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనాన్ని చెల్లించాలని సెకండ్ ఏఎన్ఎం బొమ్మగాని సైదమ్మ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సెకండ్ ఏఎన్ఎం ల సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మమ్ములనుముందస్తుగా అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు. గత 15 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందించడంతోపాటు కరోనా సమయంలో సైతం మా ప్రాణాలను లెక్కచేయకుండా పనిచేసిన మాపై ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు. సుప్రీంకోర్టు సైతం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్తున్నప్పటికీ అరకొర జీతభత్యాలు చెల్లిస్తున్నారని మొదటి ఏఎన్ఎం కు సమానంగా అన్ని పనులు చేస్తున్నప్పటికీ మమ్మల్ని రెగ్యులర్ చేయకపోవడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా మా సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో శైలజ, జయమ్మ, చంద్రకళ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలలోనే నాణ్యమైన విద్య:ఆర్డీవో సూర్యనారాయణ



**కోదాడ,ఆగస్టు 04 మనం న్యూస్:** ఖమ్మం జిల్లా కల్లూరు నుండి ఇటీవల కోదాడకు నూతనంగా విచ్చేసి కోదాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ తన పెద్ద కుమారుడైన షణ్ముఖ నాయుడు ను కోదాడలోని కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ట్స్ గ్రూపు హెచ్ఈసి నందు చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ షణ్ముఖ నాయుడుకి అడ్మిషన్ అందించి,ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ ల పిల్లలే కార్పొరేట్ విద్య అంటూ హైదరాబాద్ తరహాలో లక్షలు లక్షలు ఖర్చుపెట్టి చదివిస్తుంటే కోదాడ ఆర్డిఓ ప్రభుత్వ కళాశాల లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తన కుమారుడిని ప్రభుత్వ కళాశాలలో చేర్పించినందుకు ఆర్డీవో సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.మా కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా




**నల్గొండ- ఆగస్టు 4(మనం న్యూస్ ) :** జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బిసి లకు 50శాతం రాజకీయ రిజర్వే షన్లు కల్పించాలని ,కేంద్రంలో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖని ఏర్పాటు చేయాలని, జాతీయ జనగణనలో బిసి కుల గణన చేపట్టాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్ లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరిగినది. కార్యక్రమంలో బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురగోని రాంబాబు.బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదగోని మహేష్ కుమార్..బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్.బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్ జిల్లా నాయకులు అక్కెనపల్లి సతీష్ పాల్గొన్నారు

# రైతు గోడు పట్టించుకోని ప్రభుత్వం

## – సకాలంలో సాగర్ నీళ్లు విడుదల చేయాలి
## :టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి ప్రభాకర్



**కోదాడ,ఆగష్టు 04మనంన్యూస్** తెలంగాణ రాష్ట్రంలో రైతుల గోడు ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని వర్షాకాల సీజన్ మొదలై పక్షం రోజులు గడుస్తున్నా నేటికీ సాగర్ ఎడమ కాలవ నీళ్లు రైతాంగానికి ఇవ్వలేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగానికి సాగర్ ఎడమ కాలువ కు నీళ్లు విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల సమీపిస్తున్నందున ఎన్నికల స్టంట్ తో రుణమాఫీ ప్రకటన చేస్తుందని, రైతులకు చేసింది ఏమీ లేదని, రుణమాఫీ ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదారులకు ఎటువంటి మౌలిక సదుపాయాలు లేకుండా పంపిణీ చేశారని ప్రభుత్వం వెంటనే లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో హామీ ఇచ్చి మోతే మండలానికి పాలేరు నుండి లిఫ్ట్ ద్వారా నీరు అందిస్తామని ఎన్నికల హామీలు చెప్పి నేటికీ మర్చిపోయారని బిఆర్ఎస్ నేతలు గత ఎన్నికల హామీలు మరిచి అభివృద్ధి చేశామని ఆర్భాటం చేస్తున్నారని ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసిందని ప్రతి గ్రామపంచాయతీలో నిధుల కొరతతో అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని ప్రభుత్వం గ్రామాలను గ్రామాల్లో పారిశుధ్యని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. ఎన్నికల సమీపిస్తున్నందున ప్రజలకు మాయమాటలు చెప్పి మరొకసారి అధికారంలోకి రావాలని కేసీఆర్ పన్నాగం పన్నుతున్నారని ప్రజలు తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరు సూర్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత బంధు పేరుతో రైతుబంధు పేరుతో ప్రజల్ని మోసగిస్తున్నారని ఎన్నికలు సమీపిస్తుండటంతో మాటల గారడీ చేస్తూ ప్రజలని మభ్యపెడుతూన్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం మద్యంపై ఉన్న శ్రద్ధ సాగినీటిపై లేదని ఆరోపించారు.ఈ సమావేశంలో మునగాల మండల అధ్యక్షులు దోసపాటి రాములు,అనంతగిరి మండల అధ్యక్షులు చేపల శ్రీనివాస్,నల్లగొండ పార్లమెంటు ఉపాధ్యక్షులు కొల్లు నరసయ్య,చిలుకూరు వైస్ ఎంపీపీ జన్నపనేని కృష్ణారావు,రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు శ్రీమన్నారాయణ,సాతులూరు గురవయ్య,సైదిరెడ్డి,బీసీ సెల్ నాయకులు సైదులు,ఎస్టీ సెల్ నాయకులు జీవ్లా నాయక్,భాస్కర్,సైదులు,దుర్గారావు,పల్లపు నాగేశ్వరరావు,మైకు నాగులు,తామస్,నాగిరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యుజే హెచ్ 143 యూనియన్ అలుపెరగని పోరాటం.

### :యూనియన్ సభ్యత్వం తీసుకున్న సీనియర్ జర్నలిస్టు రమేష్.
### :యూనియన్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా.



**కోదాడ,ఆగష్టు 04మనం న్యూస్:**జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మాత్రమేనని సీనియర్ జర్నలిస్ట్ లావుడియా రమేష్ అన్నారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు సంఘం నుండి తన సభ్యత్వాన్ని రద్దు చేసుకొని,తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ లో ఆ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వారధిగా ఉంటూ నిత్యం జర్నలిస్టు సమస్యలపై మరియు ఇండ్ల స్థలలకై పోరాడుతున్న యూనియన్ టి డబ్ల్యూ జే హెచ్ 143 మాత్రమే అన్నారు.యూనియన్ యొక్క విధి విధానాలకి ఆకర్షితుడై యూనియన్ లో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ అభినందనలు తెలిపారు.వారితోపాటు యూనియన్ నాయకులు,జర్నలిస్టులు రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్,ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి నూకపంగు గోపాలకృష్ణ,జర్నలిస్టు నూకపంగు ఈదయ తదితరులు పాల్గొన్నారు.

## డయాగ్నస్టిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి



**నల్గొండ, ఆగస్టు 4( మనం ప్రతినిధి )** : డయాగ్నస్టిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హన్నా డయాగ్నస్టిక్ సర్వీసెస్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు అందుబాటులో డయాగ్నస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేయడం హర్ష నియమన్నారు. ఈ సెంటర్లో రక్త మూత్ర థైరాయిడ్ బివి షుగర్ అన్ని రకాల పరీక్షలు చేయబడును అని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, కౌన్సిలర్ గోగుల శ్రీనివాస్ యాదవ్ , గోదావరి గూడెం ఎంపీటీసీ ఊట్కూరి సందీప్ రెడ్డి, ఆ డయాగ్నస్టిక్ మేనేజింగ్ డైరెక్టర్ కోరెక్క దీపక్ కుమార్, టెక్నీషియన్లు లోకేష్, భవాని, హెడ్ కానిస్టేబుల్ జయరాజు, ఎస్కే లతీఫ్ శంకర్ గొల్లదు వెంకన్న రవి పాల్గొన్నారు.

## లిక్కర్ పై ఉన్న ప్రేమ రైతుల సాగునీరుపై లేని ప్రభుత్వం

### – మరొకసారి రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.
### – సాగర్ ఎడమ కాలువకు తక్షణమే నీరందించాలి:డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ,ఆగష్టు 04మనం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం లిక్కర్ పై చూపుతున్న ప్రేమ రైతుల సాగునీరు పై ఎందుకు సూచడం లేదు మూడు నెలలు ముందుగానే వైన్ షాప్ టెండర్లను వేశారు కానీ కాలం నెత్తి మీదకు వచ్చిన సాగునీరు మాత్రం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.శుక్రవారం 20వ రోజు మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా మునగాల మండల పరిధిలోని బరాకత్ గూడెం ముకుందాపురం ఆకుపాముల కోదండ రామాపురం నరసింహపురం కృష్ణాపురం గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లిక్కర్ పై ఉన్న ప్రేమ రైతులకు సాగునీరు అందించడంలో లేదని ఆయన ఎద్దేవ చేశారు. గత తొమ్మిది సంవత్సరాల పాలనలో రైతులను ఎన్నో రకాలుగా మోసం చేసుకుంటూ వస్తున్న కెసిఆర్ ఇప్పుడు కూడా తన బుద్ధిని చూపించాడని అన్నారు.రైతులకు రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసి రుణమాఫీ చేస్తున్నట్లే చేసి కానీ వడ్డీని మాత్రం రైతులే కట్టాలని చెప్పిన కెసిఆర్ రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని అన్నారు. గతంలో రైతుబంధు పేరుతో రైతులకు అందించే సబ్సిడీలు అన్ని తీసేయడం వలన రైతుబంధు డబ్బులు విత్తనాలకు ఎరువులకు రైతు సామాగ్రిలకు మించి ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతున్నాయని అన్నారు.ఎడమ కాలువ సాగినీరు అందించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని కాలం నెత్తి మీదకు వచ్చిన ఇంతవరకు నీరు అందించకపోవడం వలన రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.కోదాడ నియోజకవర్గంలో ప్రజలు రాజకీయాలలో కొత్తదనాన్ని యువతను కోరుకుంటున్నాను అన్నారు.రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,మట్టయ్య యాదవ్,రవి, కోటయ్య,రాముడు,శివ,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్,కతిమాల వెంకన్న,చంద్రకళ, గౌతమి,కళావతి మాలోవత్ బాలు,అయ్యప్ప, అప్పారావు,ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,స్రవంతి,బాలి లక్ష్మి,సునీత,రమణి,నవీన్,అభినవ్,పవన్,నందు,చంటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమవుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవనము

### .... ఎంపీపీ ధనావత్ బాలాజీ–



**అడవిదేవులపల్లి, ఆగస్టు 4, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంన నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను పదిహేను రోజుల్లోగా ప్రారంభించి విద్యార్థుల వసతి సౌకర్యాలను తీర్చనున్నామని మండల పరిషత్ అధ్యక్షులు బాలాజీ నాయక్ పేర్కొన్నారు. ఈసందర్బముగా ఆయన శుక్రవారం మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తో కలిసి నూతన కస్తూరిబా గాంధీ విద్యాలయం ను పరిశీలి%శీ%చినారు. అనంతరం ఎంపీపీ బాలాజీ నాయక్ మాట్లాడుతు అత్యాధునిక వసతులతో తరగతి గదులు టాయిలెట్స్ మరియు డైనింగ్ హాల్ ఏర్పాటు చేశామని వసతులతో బాలికలకు అందుబాటులో సౌకర్యవంతంగా నూతన భవనాన్ని నిర్మించామని తెలిపారు. ప్రస్తుతం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 250 మంది విద్యార్థులు పాఠశాల నిర్వహించబడుతుందని భవిష్యత్తులో ఇంటర్మీడియట్ వరకు పొడిగించే ప్రతిపాదనలు పంపనున్నామని తెలిపారు.బాలికలకు పూర్తి రక్షణతో రెసిడెన్షియల్ పద్ధతిలో ఆధునిక విద్యను అందించే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు ఆధునిక హంగులతో భవనానికి నిధులు కేటాయించి భవన నిర్మాణానికి సహకరించిన శాసనసభ్యులు భాస్కరరావుకు కృతజ్ఞతలు తెలియజేసారు . వారి వెంట మండల విద్యాధికారి బాలాజీ నాయక్ ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్బాస్ అలీ, ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి ,జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు బాలు తదితరులు ఉన్నారు

# జర్నలిస్టు పక్షపాతి బి అర్ ఎస్ ప్రభుత్వం

**తెలంగాణ జర్నలిస్టుల పక్షపాతిగా బి అర్ ఎస్ ప్రభుత్వం**
**ం జర్నలిస్టుల సంక్షేమానికి 143 కట్టుబడి ఉంది**
**ం జర్నలిస్టు భవనం కు స్థలం కేటాయింపు హర్షనీయం**
**ం %ఖఔజీ%-143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్**



**నల్లగొండ :ఆగష్టు 4( మనం న్యూస్ ) :** ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బి ఆర్ ఎస్ ప్రభుత్వం యావత్ తెలంగాణ జర్నలిస్టుల పక్షపాతిగా వ్యవహరిస్తుందని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గు%శీ%డగోని జయశంకర్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాదులోని ఉప్పల్ బాగాయత్ లో జర్నలిస్టు భవన%శీ% నిర్మాణానికి సుమారు రెండు వేల గజాల స్థలాన్ని కేటాయించడం పట్ల %ఖఔజీ ఎ%143 నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక పెద్ద గడియారం కూడలి లో సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, మీడియా అకాడమీ చైర్మన్, %బఖఱ% రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ల చిత్ర పటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం, %ఖఔజీ% ఉమ్మడిగా నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. రెండు దశాబ్దాల మలి దశ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కు గుర్తింపుగా ప్రభుత్వ%శీ% జర్నలిస్టు భవన్ (%జీఖీ%) కు స్థలం కేటాయింపు అని అభివర్ణించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధన అనంతరం జర్నలిస్టుల సంక్షేమానికి కెసీఆర్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం కసరత్తు ప్రారంభమైందని, అతి త్వరలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళ స్థలాల పంపిణీ జరుగుతుందన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సార్ నేతృత్వంలో జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో పురోగతి సాధించామని, సాధ్యమైనంత తరితగతిన పెండింగ్ సమస్యలు అన్ని పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తంచేశారు. అనంతరం జర్నలిస్టుల%శీ%దరూ ముక్తకంఠంతో ప్రభుత్వానికి, %ఖఔజీ% రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు మామిడి దుర్గాప్రసాద్ యాదవ్, మదూరి నరేందర్, జిల్లా నాయకులు రాతికింది అంజయ్య గౌడ్, అన్నమోజు మధనాచారి, కంది సూర్యనారాయణ, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్నమల్ల రమేశ్ బాబు, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు వంగాల శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దండెంపల్లి రవికుమార్, అశోక్, కే. శ్రీనివాస్, ఉబ్బని సైదులు, సోమ చంద్రశేఖర్, జంజిరాల లెనిన్, చింత యాదగిరి, మధు, ముచ్చర్ల శ్రీనివాస్, కత్తుల యశ్వంత్, వెంకన్న, ప్రవీణ్, సందీప్ తదితరులున్నారు.

# ఏఎన్ఎమ్ ల న్యాయపరమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలి

**మిర్యాలగూడ ఆగష్టు 04 (మనం న్యూస్) :**కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎమ్ లను రెగ్యులర్ చెయ్యాలని రాష్ట్ర వ్యాప్తంగా కొద్ది రోజులుగా జరుగుతున్న సమ్మె లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎమ్ లు శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని పలు పోలిస్టేషన్ పరిధిలోని ఏఎన్ఎమ్ లను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ పై పలువురు ఏఎన్ఎమ్ లు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెబుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు మాత్రం అన్యాయం చేస్తున్నారని అన్నారు. కరోనా సమయంలోను తమ ప్రాణాలను పణంగాగా పెట్టి సేవలందించామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రవేశపెట్టే ఏ ఆరోగ్య పథకమైన తామే నిర్వహిస్తూ తలకు మించిన భారం తోటి అనారోగ్యంకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ కిట్ , ఎన్ డి డి , ఎన్ సి డి , హెచ్ ఎం ఎస్, ఐ హెచ్ ఐ పి, మిషన్ ఇంద్రధనస్సు వంటి అన్ని రకాల సర్వేలు, ఆన్లైన్ డేటా ఎంట్రీలు రెండవ ఏఎన్ఎంలు మాత్రమే చేస్తున్నారని కాబట్టి తమను ఎటువంటి అర్హత పరీక్ష లేకుండానే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన



వారిలో మంజులత , ఉమారాణి ,నాగమణి , కృప ,మాధవి , సంధ్య ,శోభ,విజయలక్ష్మి , చైతన్య , భాగ్యమ్మ , ప్రమీల లు ఉన్నారు

# వలిగొండలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




**వలిగొండ, ఆగష్టు 4(మనం న్యూస్):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వలిగొండ సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, డాక్టర్ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని శిశువు పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని బిడ్డ పాలు తాగిన వెంటనే భుజంపై వేసుకోవాలని, అదేవిధంగా ప్రతినెల శిశు బరువు తెలుసుకోవాలని, గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎర్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, సూపర్వైజర్ జి ధనమ్మ, అంగన్వాడి టీచర్లు మామిళ్ళ వసంత, పబ్బు నాగమణి, పంజాల పద్మ బాల, విజయ, సబిత, నిర్మల, ఆశా వర్కర్లు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రేస్ యూత్ అధ్యక్షునికి సన్మానం



**మర్రిగూడ, ఆగస్టు 04,మనం న్యూస్:**నూతనంగా ఎన్నికైన మర్రిగూడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేశ్ యాదవ్ ని మర్రిగూడ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్ ,ఎస్టీ సేల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీను నాయక్ ,జిల్లా ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి గ, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య , ఉపాధ్యక్షుడు యాది రెడ్డి ,జనరల్ సెక్రెటరీ సిద్దాపురం జంగయ్య, బండ యాదయ్య ట్రెజర్ కొట్టం శ్రీను , యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికులకు కిరాణం సరుకుల పంపిణీ



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 4 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్లు వారి డిమాండ్ల సాధన కోసం 16 రోజులుగా సమ్మె చేయడం జరుగుతుంది. ఈ సమ్మెలో భాగంగా శుక్రవారం రోజు అర్ధ నగ్న ప్రదర్శనలతో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కూరెళ్ళ కిష్టయ్య, గౌరవ అధ్యక్షుడు పెండెం సత్యపాల్, కోశాధికారి సూదగాని రమేష్, వర్కర్లు తాళ్లపల్లి నరసింహ, గడ్డం ఐలయ్య, బుష్పాక ఉప్పలయ్య, కోల మల్లయ్య, కల్వల లక్ష్మయ్య, వస్తుప్పుల పాపయ్య, యాదయ్య, ముత్తయ్య, రామచంద్రు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా శుక్రవారం ఆత్మకూరు గ్రామ కిరాణా షాప్ అసోసియేషన్ తరపున సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కిరాణా షాప్ అసోసియేషన్ అధ్యక్షులు మురారి శెట్టి సందీప్ మరియు దాచా రమేష్, దామోదర్ రెడ్డి, నటరాజ్, రంగ శేఖర్, శిగ శ్రీనివాస్, శిగ లక్ష్మణ్, ఎండి. అఖ్జాల్, పరకాల శేఖర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి: పేర బోయిన స్వామి

**.......... ఎమ్మెల్యే గొంగిడి సునిత కు వినతిపత్రం..........**



**యాదగిరిగుట్ట ,ఆగస్టు 4 (మనం న్యూస్ ) :** గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బంది స్వీపర్లను పర్మినెంట్ చేయవాలని, మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలికాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి మున్సిపల్ కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పేరబోయిన స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి ని తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారని యాదగిరిగుట్ట అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని యాదగిరిగుట్టను మున్సిపల్ గా ప్రకటించారని, గతంలో పనిచేసిన సిబ్బంది 76 ఉన్నారని 67 మందికి పర్మినెంట్ చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. యాదగిరిగుట్టలో 12 వార్డులలో సిబ్బంది కొంతమంది ఉండడంతో పని భారం పెరుగుతుందని కార్మికులకు ఇబ్బందులు పడవలసి వస్తుందని, ప్రతిరోజు యాదాద్రిని దర్శించుకునేందుకు వివిఐపీలు రావడంతో యాదగిరిగుట్ట తో పాటు యాదగిరిగుట్ట లోని పురవీధులన్నీ శుభ్రం చేయవలసి వస్తుందని దీంతో పని భారం పెరుగుతుందని అన్నారు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని అదనపు సిబ్బందిని నియమించాలని అన్నారు. ఎమ్మెల్యే గొంగిడి సునీత సానుకూలంగా స్పందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొన్ని ఐలమ్మ సూదగాని అయ్యం తూర్పంగా అండాలు గేదపాక హరిబాబు జహంగీర్ జయమ్మ బుగ్గ సురేష్ నరేష్ గేదపాక కలమ్మ తూర్పంగా తిరుపతి ఒగ్గు గణేష్ యదపాక నరసింహారావు కొన్నే చిన్న లలిత పాల్గొన్నారు.

## నిడమనూరు మండలంలో ఏఎన్ఎం ను అరెస్టు చేసిన పోలీసులు



**నిడమనూరు,ఆగస్టు 4 (మనం న్యూస్ ) :** జిల్లా నిడమనూరు మండలంలో సెకండ్ ఏఎన్ఎం లు ఆర్ సుచిత్ర, మంజుల అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సెకండ్ ఏఎన్ఎమ్ లను, శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఏఏన్ ఎంల అక్రమ అరెస్ట్ లకు ఏఐటీయూసీ ఖండన

**-పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి**
**- కరోనాలో కష్టపడి పనిచేస్తే అరెస్టులే బహుమానమా?**
**- అరెస్ట్ అయినా రెండో ఏఎన్ఎం ల ఆవేదన**
**- ఏఐటీయూసీ చలో అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్నా పోలీసులు**
**- పలువురు ఏఐటీయూసీ నాయకులతో పాటు సెకండ్ ఏఎన్ఎం లూ అరెస్ట్**

**నల్గొండ – ఆగస్టు 4( మనం ప్రతి నిధి) :** కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి లు ప్రాణాలను ఎదురోడ్డీ కష్టపడితే తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందని నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ లో పనిచేస్తున్న లని ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా జులై 26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలియజేశారు. ఆ నోటిఫికేషన్ లో కూడా గతంలో 2018లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు 30 మార్కులు వెయిటేజ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుదించారన్నారు. వాస్తవానికి ఇప్పుడు 40 మార్కులు వెయిటేజీ ఇవ్వాల్సి ఉండగా సగానికి సగం కుదించటమేందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెండవ ఏఎన్ఎం లందరినీ భేషరతుగా రెగ్యురేషన్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న వారిని తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించటం దారుణమైన విషయం అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను నిలపటానికి తమ ప్రాణాలను ఎదురొడ్డి కష్టపడి పని చేసినందుకు తెలంగాణ ప్రభుత్వం తమకు అరెస్టులను బహుమతిగా ఇవ్వడం బాధాకరమైన విషయం అన్నారు. సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే అంతవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని, అధికారులు పోలీసులు బెదిరించిన భయపడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో ఏఐటీయూసీ నాయకత్వం ఇచ్చే కార్యక్రమాలను విజయవంతం చేస్తామని వారు ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు. అరెస్టయినా ఏఎన్ఎం ను బేషరతుగా విడుదల చేయాలని వారిపై ఎటువంటి కేసులు నమోదు చేయవద్దనీ ప్రభుత్వానికి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. మహిళలని చూడకుండా రాత్రి తెల్లవారుజామున అరెస్ట్ చేయటం ఏమిటని ఆయన ఈ సందర్భంగా పోలీసులను ప్రశ్నించారు. ఇటువంటి చర్యలకు దిగితే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలియజేశారు.రెండవ లను అక్రమంగా అరెస్ట్ చేటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దేవేందర్ రెడ్డి తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**అడవిదేవులపల్లి, ఆగస్టు 3, (మనం న్యూస్ ):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 19 ఏళ్ల మధ్య వయసున్న,విద్యార్థిని, విద్యార్థులకు ఎంపీపీ బాలాజీ నాయక్ చేతుల మీదుగా ఆల్బెండజోల్ మాత్రలు వేసినారు.అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో , సంక్షేమ వసతి గృహాల్లో మొత్తంగా 2090 మంది బాలబాలికలకు, చిన్నారులకు మండల వైద్యాధికారులు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినారు.వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారులు, సూపర్ వైసర్స్, %ూచీవీం% కార్యక్రమాన్ని పరివేక్షించి పరిశీలించినారు. ఎక్కడ కూడా ఎలాంటి ప్రతికూల సంఘటన లు లేకుండా కార్యక్రమంలో 95% పిల్లలకు మాత్రలు పంపిణీ చేసారు.మిగిలిన 5% పిల్లలకు %మీ్రా ఖ% దినము ఈ నెల 10వ తారీఖున మాత్రలు పంపిణీ జరుగుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అడవిదేవులపల్లి వైద్యాధికారి %ణతీ% ఉపేందర్ తెలియజేసారు.ఈ సందర్భంగా ఎంపీపీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ విద్యా పనితీరును దెబ్బతీసే అంటు వ్యాధులు మరియు ఇతర అంటువ్యాధుల నుండి సరైన రక్షణ పొందడం చాలా అవసరమని అన్నారు.

కార్యక్రమం లో జడ్పీటీసీ సేవ్య, జిలకరకుంట సర్పంచ్ కుర్ర ఫకీరా , చిట్యాల మాజీ సర్పంచ్ రామారావు,%గ్రాూ% అడవిదేవులపల్లి %ఎవీ% అబ్బాస్ అలీ , %గ్రాూ% వీర్లపాలెం %ఎవీ% సత్యనారాయణ గారు, %ూూ% వీర్లపాలెం %ఎవీ% మంగమ్మ, %ఖూూ% ముదిమాణిక్యం %ఎవీ% ఆనంద్, %ూూ% గోన్య తండా %ఎవీ% శ్రీమతి యశోద వైద్య సిబ్బంది సాహిద్ %జనూ%, సత్యనారాయణ రెడ్డి %ఎజు, ూచీవీం% ముత్యాలమ్మ, జానకమ్మ, సైదమ్మ, కవిత, భాగ్య, ఆదిలక్ష్మి ఆశాలు, %×జణూ% సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు బీసీ గురుకుల విద్యార్థి ఎంపిక



**నాగార్జునసాగర్ ఆగస్టు 4 మనం న్యూస్** నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల కు చెందిన సురేష్ ఇటీవల నల్గొండలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో రన్నింగ్ విభాగంలో 400 మీటర్ల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈనెల 7వ తేదీ హనుమకొండ లో నిర్వహించు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనచున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ మన పాఠశాలకు రాష్ట్రస్థాయి పోటీల నుండి జాతీయస్థాయి పోటీలకు ఎదిగి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆశించినారు శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకాంత్ పాఠశాల సూపర్డెంట్ నరేందర్ రెడ్డి పిడి జ్యోతి పిఈటి నరసింహ జానకిరామ్ తదితరులు అభినందించారు

# పల్లె దవాఖాన మంజూరు చేయాలి



**చింతపల్లి ఆగస్టు 4 (మనం న్యూస్):** దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి పల్లె దవాఖాన మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావుకి శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మంత్రి స్పందించి త్వరలోనే పల్లె దవాఖాన ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ ్ల సుభాష్ పాల్గొన్నారు.

# ఘనంగా చాందుఖాన్ జన్మదిన వేడుకలు



**బీబీనగర్: ఆగష్టు4, (మనం న్యూస్) :** హిందుస్థాన్ పరిశ్రమ కార్మిక అధ్యక్షుడు, ఐన్ టీయూ జిల్లా నాయకుడు మహమ్మద్ చాంద్ ఖాన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరిశ్రమ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



**భువనగిరి, ఆగస్టు 4 (మనం న్యూస్):** శుక్రవారం నాడు జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని సందర్శించి 2023-25 సంవత్సరం లైసెన్స్ పీరియడ్ సంబంధించి నూతన ఆబ్కారి మద్యం దుకాణాల గజిట్ నోటిఫికేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# గద్దల మల్లమ్మకు నివాళులు



**త్రిపురారం, ఆగస్టు 5 మనం న్యూస్:** త్రిపురారం మండలం బొర్రాయపాలెం గ్రామానికి చెందిన గద్దల మల్లమ్మ పార్దివదేహానికి పూలమాలలు వేసిన కుందూరి జయవీరారెడ్డిలి అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి పార్దివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

# తేజవత్ హరి నాయక్ కుటుంబ సభ్యుకు పరామర్శ



**త్రిపురారం, ఆగస్టు 5 మనం న్యూస్:** త్రిపురారం మండలం తేజవత్ హరి నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జున సాగర్ యువ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి త్రిపురారం మండలం: లోక్యా తండా గ్రామం లో ఇటీవల మరణించిన తేజవాత్ హరి నాయక్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి వారితోపాటు త్రిపురారం మండల ఎంపీపీ అనుముల శ్రీనివాస్ రెడ్డి భారతి భాస్కర్ నాయక్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ,నల్గొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనుముల జై క్రిష్ణ ,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**అడవిదేవులపల్లి, ఆగస్టు 4, (మనం న్యూస్ ):** రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలను అధికారులు పరి శీలనకు సిద్ధమ య్యారు. ఈ క్రమంలో అడవిదేవులపల్లి మండల పరిధిలో ఉన్నపోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ చెన్నయ్య శుక్రవారం పరిశీలించినారు. అదేవిదంగా మండలకేంద్ర పరిధిలోని నడిగడ్డ గ్రామపంచాయతీలో నూతనంగా ప్రతిపాది%శీ%చిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి పరిశీలనకు వచ్చినట్లు వారు తెలిపారు. ఆయన వెంట ఆర్. ఐ రామకృష్ణ , రెవెన్యూ అధికారులు,బిఎల్ఓ లు ఉన్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

(మొదటిపేజీ తరువాయి)

పోనుగోటి శ్రీనివాస్, గరిగంటి లక్ష్మయ్యలు కలిసి జిల్లా కేంద్రంలోని అంజనాపురి చౌరస్తా నందు గల వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను పార్టనరీషిప్‌లో నడుపుతున్నారు. నిందితుడు కంచి లింగరాజు మృతుడుశ్రీనివాస్‌లు బంధువులవుతారని తెలిపారు. ఈక్రమంలో పోనుగోటి శ్రీనివాస్‌రావు(43) పార్టనర్‌లలో ఒకరైన లక్ష్మయ్యకు లింగరాజు తెలియకుండా తన వాటాను గత నెల 24వ తేదిన విక్రయించాడు. ఈవిషయం అదే రోజు సాయంత్రం ఊరుకు వెళ్లొచ్చిన లింగరాజు తెలియడంతో కోపోద్రికుడై శ్రీనివాస్‌ను చేయి చేసుకున్నాడు. అంతటితో ఆగకుండా మరుసటి రోజున పట్టణంలోని గొల్లబజార్ డబుల్ బెడ్‌రూంకు చెందిన షేక్ సత్తార్‌ను సాయంకాలం వేళ పిలిపించుకొని మరొకసారి శ్రీనివాస్‌పై దాడికి పాల్పడి పక్కన ఉన్న వేరొక ఇంట్లో బందించేందుకు ప్రయత్నించారు. ఈదాడిలో లింగరాజు మృతుడిని కర్రతో బలంగా తలపై కొట్టి మరొకసారి గోడకు బలంగా కొట్టటంతో ఆపస్మారక స్థితిలో వెళ్లిన తర్వాత దగ్గరలోని సద్దల చెరువులోకి తీసుకెళ్లి నీళ్లలో ముంచి నిందితులు ఇద్దరు హత్య చేశారు. దీనిని సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. 27వ తేదిన సద్దుల చెరువులో మృతదేహంపైకి తేలడాన్ని గమనించిన కొందరు ఈవిషయం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు తనదైన శైలీలో విచారణ చేపట్టారు. మృతురాలి భార్య ఉమ మృతి చెందింది తన భర్తనే అని నిర్ధారించడంతో శుక్రవారం వాటర్ సర్వీసింగ్ సెంటర్లో నిందితులు ఇద్దరు ఉండటంతో వారిని పట్టుకొని విచారణ చేపట్టారు. ఈహత్య చేసింది తామేనని ఒప్పుకున్నారని తెలిపారు. ఆనంతరం హత్యకేసును చేదించిన పోలీసులను అభినందించారు. ఈసమావేశంలో సీఐ రాజశేఖర్, ఎస్‌ఐలు సైదులు, యాకూబ్, మహేంద్రనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 వరకు టెండర్ ధరఖాస్తు చేయవచ్చు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 04 మనం న్యూస్:** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న 99 మద్యం దుకాణాలకు ఈ నెల 18 వరకు టెండర్ల ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కె అనిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టెండర్ ద్వారా వచ్చిన ధరఖాస్తులను ఈనెల 21 తేదిన స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలను కేటాయించడం జరుగుతుందని, ఎంపిక అయిన అభ్యర్థి 2023-25 వరకు దుకాణాలను నడ ఎడం జరుగుతుందని పేర్కొన్నారు. గౌడ సామాజిక వర్గానికి 27, ఎస్సీ 10, ఎస్టీ 03, జనరల్ 59 మొత్తం 99 దుకాణాలను కేటాయిస్తున్నట్లు తెలిపారు.

## పగిడిమర్రి రాజు కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేత



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు04(మనం న్యూస్):** ప్రజానాట్యమండలి కళాకారుడు పగిడిమర్రి రాజు ఇటీవల చెరువులో పడి మృతి చెందడంతో వారి కుటుంబానికి జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ రూ. 10వేల ఆర్దిక సాయంను కుటుంబ సభ్యులను అందజేశారు. పార్టీ పరంగా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, పెద్ది శ్రీనివాస్, కుంభం నాగరాజు, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, వార్డు సభ్యులు చెనగాని యాగానందం, చింతల దీపికసురేష్, బొబ్బిలి లింగమల్లు, ఎల్లేష్, సాయిలు, చింతల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 04 మనం న్యూస్:** స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని టిపిసిసి అధ్యక్షుడు పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 3వ రోజు స్థానిక 27వ వార్డు ప్రియాంక కాలనీలో ఆ పార్టీ నాయకులు శనగాని రాంబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నీళ్లు నిధులు, నియామకాల కోసం కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సిఎం కేసిఆర్ పాలనలో గత 9 సంవత్సరాలుగా యువత పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. స్థానికేతరుడు మంత్రి జగదీష్‌రెడ్డి హయంలో పేట నియోజకవర్గంలో సాండ్, ల్యాండ్, వైన్, మైన్‌ల మాఫియాదే ఇష్టారాజ్యంగా తయారైందనిపేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులని రానున్న ఎన్నికలలో మంత్రికి తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే పార్టీ అని, ఓటర్లు కాంగ్రెస్‌వైపే మొగ్గు చూపుతారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు షఫి ఉల్లా, పెద్దిరెడ్డి రాజా, ఎస్‌కె ఫారూక్, నామ ప్రవీణ్, పిల్లల రమేష్‌నాయుడు, మధు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రావణ కాష్టం కొనసాగుతుంది



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 04 మనం న్యూస్:** ఆదివాసీల భూములను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడానికే ప్రధాని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, అందులో భాగంగానే మణిపూర్‌లో రావణ కాష్టం కొనసాగుతుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక స్పందన డీగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మణిపూర్‌లో కుకీ, నాగ ఆదివాసి మహిళలపై అత్యంత అమానుషమైన నగ్నంగా ఊరేంగిపు చేసి అత్యాచారం చేసిన నిందితులను బైరాన్ సింగ్, నరేంద్రమోడీ ప్రభుత్వాలు కఠినంగా శిక్షించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దీనిని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. రెండు ఆదివాసి తెగలపై జరుగుతున్న హింసకాండను చేపట్టిన నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, గోపినాథ్, సైదులు, జనార్ధన్, నర్సయ్య, మధు, వెంకట్, బాలస్వామి, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసిన ఉద్యోగికి గుర్తింపు ఉంటుంది :ఎంపీపీ



**నాగారం, ఆగస్టు04(మనం న్యూస్):** కష్టపడి పనిచేసిన ఉద్యోగికి ఎల్లప్పుడు గుర్తింపు లబిస్తుందని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ హరిచంద్రప్రసాద్ ఆత్మీయ వీడ్కోల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇంకా ఉన్నత పదువులు పొంది ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ఉండి అభివృద్ధి పదం వైపు నడిపించి కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో జి. శోభారాణి, ఎస్ఐ ముత్తయ్య, ఏవో గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీఉలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

జరిగే హాజరవు ప్రతినిధి ఫోటోలు), ఆధార్కార్డు జీరాక్స్ కాపీ, పాన్ కార్డు జీరాక్స్ కాపీ, గౌడ, ఎస్సి, ఎస్టి సామాజిక వర్గానికి కేటాయించిన మద్యం దుకాణంనందు దరఖాస్తు చేయాల్సిన అభ్యర్థి ప్రభుత్వంచే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం లేని ఎడల ఈనెల 31 తేదీలోపు సమర్పిస్తానని తెలుపుతూ అండర్ టేకింగ్ పత్రం సమర్పించి దరఖాస్తు చేసుకోవచ్చును. 21 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే అర్హులని తెలిపారు. వివిధ కేసులలో ఏదైనా శిక్ష పడిన వారు ప్రభుత్వానికి ఏ ఎంసమయంలోనైనా బకాయి ఉన్నవారు అనర్హులు. దరఖాస్తు ఫారాలను పోస్టాఫీసులో కానీ కొరియర్ సర్వీస్, మెయిల్లోకానీ, ఆన్లైన్ ద్వారా కానీ, ఏ సామాజిక మాధ్యమాల ద్వారా పంపించవద్దని. అట్టి దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ఒక అభ్యర్థి ఒక మద్యం దుకాణం కొరకు ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చుని. ప్రతి దరఖాస్తుకు 2లక్షల డీడీ చలానా సమర్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ మద్యం దుకాణానికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, మద్యం దుకాణాల లాటరీ ఎంపిక ప్రక్రియ నందు అభ్యర్థి ఒకటికంటే ఎక్కువ దుకాణాలు ఎంపిక కాబడిన అతనికి లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థి ఈనెల 22లోపు మద్యం దుకాణ వార్షిక లైసెన్స్. రుసుములోని 6వ వంతు చెల్లించాలన్నారు. మిగిలిన వార్షిక లైసెన్సు రుసుము మిగిలిన ఐదు వాయిదాలలో చెల్లించాలన్నారు. ఎంపిక అయిన అభ్యర్థి మద్యం దుకాణం యొక్క వార్షిక రుసుము నందు 25శాతం మాత్రమే సరిపడ బ్యాంకు గ్యారంటీ పత్రం. 25నెలల కాలపరిమితికి సమర్పించాలన్నారు. మద్యం దుకాణాల ఏర్పాటు గురించి దరఖాస్తులు సమర్పించే విషయంలో ఏదైనా సందేహాల నివృత్తికి అభ్యర్థులు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నల్గొండ కార్యాలయం, సంబంధిత ఎక్సైజ్ స్టేషన్లో ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం రామగిరి నల్గొండ 108682-223271 ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ స్టేషన్ నల్గొండ : 9440902631. ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్సపెక్టర్ స్టేషన్ మిర్యాలగూడ %జఅజశీ ˉ22 ాబస్త్ర% 4, 202346928644. దేవరకొండ 9440902633. నకిరేకల్ 9440902640. చండూరు 9705127085. నాంపల్లి 9491595724. హాలియా 9440902632"స్టాఫీసులో" కాని కొరియర్ సర్వీస్, మెయిల్లో కానీ, ఆన్లైన్ ద్వారా కానీ, ఏ సామాజిక మాధ్యమాల ద్వారా పంపించవద్దని, అట్టి దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. ఒక అభ్యర్థి ఒక మద్యం దుకాణం కొరకు ఎన్ని దరఖాస్తులైనా సమర్పించుకోవచ్చుని, ప్రతి దరఖాస్తుకు 2లక్షల డీడీ చలానా సమర్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ మద్యం దుకాణానికైనా దరఖాస్తు చేసుకోవచ్చని, మద్యం దుకాణాల లాటరీ ఎంపిక ప్రక్రియ నందు అభ్యర్థి ఒకటికంటే ఎక్కువ దుకాణాలు ఎంపిక కాబడిన అతనికి లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థి ఈనెల 22లోపు మద్యం దుకాణ వార్షిక లైసెన్స్, రుసుములోని 6వ వంతు చెల్లించాలన్నారు. మిగిలిన వార్షిక లైసెన్సు రుసుము మిగిలిన ఐదు వాయిదాలలో చెల్లించాలన్నారు. ఎంపిక అయిన అభ్యర్థి మద్యం దుకాణం యొక్క వార్షిక రుసుము నందు 25శాతం మాత్రమే సరిపడ బ్యాంకు గ్యారంటీ పత్రం, 25నెలల కాలపరిమితికి సమర్పించాలన్నారు. మద్యం దుకాణాల ఏర్పాటు గురించి దరఖాస్తులు సమర్పించే విషయంలో ఏదైనా సందేహాల నివృత్తికి అభ్యర్థులు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నల్గొండ కార్యాలయం, సంబంధిత ఎక్సైజ్ స్టేషన్లో ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కార్యాలయం రామగిరి నల్గొండ ఎ 08682-223271 ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ స్టేషన్ నల్గొండ, 9440902631, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్సపెక్టర్ స్టేషన్ మిర్యాలగూడ9440902644, దేవరకొండ9440902633, నకిరేకల్ 9440902640, చండూరు9705127085. నాంపల్లి9491595724. హాలియా 9440902632 నెంబర్లను సంప్రదించాలన్నారు. మొదటి రోజు నల్గొండలో ఆరు దరఖాస్తులు. చండూరులో 1. నాంపల్లి 3 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వైస్ ఎంపీపీ



**నాగారం, ఆగస్టు04(మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన శీలం రాములు, రామక్క, శ్రీను బుధవారం రాత్రి గోడ కూలి మృతి చెందగా వారి భౌతికఖాయానికి శుక్రవారం వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల కుటుంబ సభ్యులతో సహా వచ్చి భౌతిఖకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి: కలెక్టర్

**సూర్యాపేట ఆగస్టు 04 మనం ప్రతినిధి:** వర్షాకాలం కావడంతో వచ్చే సీజనల్ వ్యాధులు, కండ్ల కలక ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం జిల్లా, మండల వైద్యాధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరేన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రజలు వ్యక్తిగత, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తీసుకునే ఆహారంలో తాజా కూరగాయాలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు త్రాగాలని, దోమలు ప్రబలకుండా ఇళ్ల చూట్టు నీరు నిలువలేకుండా చూసుకోవాలని, జ్వరం వచ్చినట్లెయితే వెంటనే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకుని, తగు చికిత్సను పొందాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, హస్టళ్లలోని విద్యార్థులకు కండ్ల కలక వ్యాప్తి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, కళ్లకలక వచ్చినవారు తోటి విద్యార్థులతో జాగ్రత్తగా మెలగాలని, చేతి రుమాలు, టవాలు, దుప్పటి వంటివాటిని ఇతరులతో పంచుకోకూడదన్నారు. వైద్యుల సూచనలు తప్పక పాటించాలన్నారు. ప్రతి రోజు ఒక పాఠశాల, హస్టల్‌ను సందర్శించి కంటి పరీక్షలను చేపట్టాలని, ఆర్‌బిఎస్‌కె టీమ్‌లు కంటి పరీక్షలకు రెండు రోజులు నిర్వహించాలని పేర్కోన్నారు.



# తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

**పెన్‌పహాడ్ ఆగస్టు 04 మనం న్యూస్:** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ భాణాల శ్రీను మాట్లాడుతూ...... తల్లిపాలు అప్పుడే పుట్టిన బిడ్డలకు శ్రేష్టమని పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తాయని తెలిపారు. భవిష్యత్‌లో వ్యాధినిరోధక శక్తిని పెంచుతుందనిసూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఎంపిఓ నరేష్, ఎపిఎం అజయ్, ఎపిఓ రవి, ఐసిడిఎస్ సిబ్బంది అనిఫా, అంగన్‌వాడీ సిబ్బంది ఊర్మిళ, విజయ సుజాత, విఓఎల్ మమత, సరిత, ఆశా కార్యకర్తలు కవిత, వెంకటరమణ తదితరులు పాల్గోన్నారు.

**సూర్యాపేట:** మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పురపాలక పరిపాలన శాఖ సంయుక్తంగా ఈ నెల 7 వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు నాగమణి, టీచర్లు ప్రభావతి, పద్మ, వసంత, శిరీష, ఆర్‌పిలు, విజయరాణి, రేణుక, ఆయాలు రాణి, శశిరేఖ, తదితరులు పాల్గోన్నారు.




# సదరం క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి: పిడి కిరణ్

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 04 మనం న్యూస్:**

ఈ నెల 24 వరకు వివిధ తేదిలలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సదరం క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు, 19 తారీఖులలో దగ్గరలోని మీ సేవ కేంద్రాలలో ఆధార్ కార్డు, పాస్ ఫోటోను తీసుకుని వెళ్లి స్లాట్ బుక్ చేసుకోని నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో క్యాంపు హాజరుకావాలన్నారు. ఆగస్టు నెలకు మొత్తంగా 345 స్లాట్‌లు విడుదల చేయడం జరిగిందని, రూ. 35 స్లాట్ బుకింగ్ పీజును చెల్లించాలని, సర్టిఫికేట్‌లో 40 శాతం కన్నా తక్కువగా ఉంటే రిజక్ట్ అవుతుందని పేర్కోన్నారు.



## అమ్మ పాలు అమృతం వంటివి




**గుండాల,** అమ్మ పాలు అమృతం వంటివని ఐసిడిఎస్ సూపర్వైజర్ యాక్ పాషా బేగం అన్నారు శుక్రవారం రోజున మండలంలోని మరిపడిగా గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలలో చాలా పోషకాలు ఉంటాయని చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా ఆరు నెలలపాటు తల్లిపాలు పట్టించాలని తెలిపారు ఆరు నెలలు దాటిన పిల్లలకు బలమైన పౌష్టిక ఆహారంతో పాటు చిరుధాన్యాలతో తయారుచేసిన పదార్థాన్ని అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కళమ్మ స్వరూప ఆశా వర్కర్ భాగ్యమ్మ కిశోర బాలికలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు

## నూతన తహసిల్దార్‌కు శుభకాంక్షలు తెలిపిన బిఆర్‌ఎస్ నాయకులు



**తుంగతుర్తి ఆగస్టు 04 మనం న్యూస్:** ఇటివల సాధారణ బదీలలో భాగంగా మండలానికి నూతనంగా వచ్చి, బాధ్యతలను స్వీకరించిన ఎమ్మార్వో యాదగిరి రెడ్డిని శుక్రవారం వెంపటి, సూర్యాతండా సర్పంచ్‌లు అబ్బగాని పద్మాసత్యనారాయణగౌడ్, లకావత్ యాకూనాయక్‌లు, బిఆర్‌ఎస్‌వి మండల అధ్యక్షుడు రచ్చ నవీన్‌లు కలిసి శాలువాతో సత్కరించి పూలబోకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుగు మురళీ, అంబేద్కర్, దినేష్, అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## పోస్టాఫీస్‌లో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



**పెన్‌పహాడ్ ఆగస్టు 04 మనం న్యూస్:** మండల కేంద్రంలోని తపాలకార్యాలయంలో ఆధార్‌కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధార్ సేవా కేంద్రం నందు వినియోదారుల తప్పులను సరిచేసుకునే వీలుంటుందని, దీంతోపాటుగా మోబైల్ లింక్ చేయడం, కొత్త ఆధార్‌కార్డులను తీయబడునని మండల బ్రాంచ్ పోస్టుమాస్టర్ కోటేశ్వరావు పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూట

## ఘనంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు





**హుజూర్‌నగర్, ఆగస్టు 4, మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివద్ధి ప్రదాత, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పలుసేవా కార్యక్రమాలలో భాగంగా పట్టణ మైనార్టీ నాయకులు మహమ్మద్ షఫీ సహకారంతో 500బాక్సుల పౌషికాహారాన్ని పేదల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు, గోల్డ్ పిచ్చయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, చిలకబత్తిని సౌజన్యధనుంజయ, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, యరగాని గురవయ్య,సోమగాని ప్రదీప్, చంద్రమౌళి, చంటి, కోలపూడి దయాకర్, రాము, కస్తాల రామకృష్ణ, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ర్ ఆపరేటర్ గోవింద్, బిపిఎం మాధవి, తదితరులు పాల్గోన్నారు.

## తల్లిపాలు బిడ్డకు వజ్రాయుధం లాంటిది



**పాలకీడు,ఆగస్టు4,మనంన్యూస్:**

మండల పరిధిలోని బొత్తలపాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ప్రేమలత,కందగట్ల అనంతప్రకాష్‌లు మాట్లాడుతూ.... ప్రపంచ దేశాలలో కూడా తల్లిపాలు శ్రేష్టమైనవని బిడ్డకు వజ్రాయుధం లాంటిదని ప్రకటించారని బిడ్డపుట్టగానే ముర్రుపాలు తాగించాలని తల్లిపాలు అమృతం లాంటివని తల్లిపాలను బిడ్డకు 3సంవత్సరాలు త్రాగించడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు ఉపయోగించుకోవాలని, అంగన్వాడీ కేంద్రాలందిస్తున్న పౌష్టిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 5సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలని బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీకార్యదర్శి ఉప్పెల్లి బాబు, అంగన్వాడీ టీచర్లు దేవరకొండ జానకమ్మ, ఆశవర్కర్లు పిన్నెల్లి జ్యోతి, నాగసుకన్య, మాధవి, సుజాత, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వికాసం కోసం తొలిమెట్టు...

## ఎంఈఓ బాలాజీ నాయక్.-



**అడవిదేవులపల్లి, ఆగస్టు 4, (మనం న్యూస్ ):** విద్యా వికాసం కోసం తొలిమెట్టుని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రం లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ఫ్ఎల్ న్ ట్రైనింగ్ లో ఆయన పాల్గొని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తగిన సలహాలు సూచనలు చేసినారు. ఈసందర్బంగా ట్రైనింగ్ సమావేశం లో ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతు ప్రాథమిక విద్యను మరింత బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం మరిత పటిష్ఠ చర్యలు చేపట్టిందని అన్నారు . విద్యాశాఖ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 ప్రకారం 'ఫౌండేషన్ లిటరసీ న్యూరసీ' (%ఖీూచీ%) ప్రోగ్రాం ద్వారా 'తొలిమెట్టు'ను గతేడాది ప్రవేశపెట్టిందని తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం అమలుచేస్తున్న 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈ ఏడాది కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు వినూత్న కార్యాచరణ రూపొందించారని అన్నారు . ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమాలు పూర్తికాగా మండలస్థాయి శిక్షణను బుధవారం నుండి ప్రారంభించటం జరిగిందని అన్నారు. ప్రధానంగా తెలుగు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టులకు సంబంధించి ఒక్కొక్క సబ్జెక్టుకు ఇద్దరు చొప్పున మండలానికి ఆరుగురు ఉపాధ్యాయుల(రిసోర్స్‌పర్సన్)ను కేటాయించారని సూచించారు . మండలాల వారీగా కేటాయించబడిన ఈ ఆరుగురు ఉపాధ్యాయులు మండలస్థాయిలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులందరికీ శిక్షణనిస్తారని తెలిపారు. 5ప్లస్ 1 పద్ధతిలో బోధనగత సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమంలో ఉపాధ్యాయుల అభిప్రాయాల ఆధారంగా ఈ సంవత్సరం కొన్ని మార్పులు చేసిందని,. హ్యాండ్‌బుక్స్, వర్క్‌షీట్స్‌కు రూపకల్పన చేసి వర్క్‌షీట్‌లో 5ప్లస్1 పద్ధతిలో రూపొందించారని తెలిపారు. ఐదు పనిదినాల్లో ఐదు పీరియడ్ ప్లాన్స్ రూపొందిస్తూ, ప్రతిరోజు పీరియడ్ తర్వాత పిల్లలతో అభ్యాసన పత్రాన్ని పూర్తి చేయించి ఆరో రోజు మూల్యాంకన పత్రాన్ని విద్యార్థులు పూర్తిచేస్తారని అన్నారు. ఈ పత్రం ఆధారంగా వారి సామర్థ్యాలను అంచనా వేస్తారని ఇంకా వెనుకబడి ఉండే వారిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని తెలిపారు . ప్రైవేట్‌కు దీటుగా వర్క్‌షీట్స్ రూపొందించారని వీటిని సెక్రెట్ వారి పర్యవేక్షణలో తయారుచేశారు కావున 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లిష్, గణితం, హిందీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ సబ్జెక్టులపై ప్రత్యేక బోధనోపకరణాలతో పాఠాలు బోధిస్తారని తెలిపారు . సులభంగా చదవడం, రాయడంపై ఉపాధ్యాయులు బోధించి గణితంలో సంఖ్యలు గుర్తించడం, చదవడం, రాయడం, సంఖ్యలను పోల్చడం, కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలపై పాఠాలు బోధిస్తారు. కావున ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో విషయ అవగాహన, ప్రశ్నించడం-పరికల్పన చేయడం, ప్రయోగాలు-క్షేత్ర పరిశీలన, బొమ్మలు గీయడం-నమూనాలు తయారు చేయడం, సమాచార నైపుణ్యాలపై బోధించనున్నారని అన్నారు. ఇలా వారంలో ఐదురోజులు విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో ప్రత్యేకంగా బోధించి 6వ రోజు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ న్ మండల నోడల్ అధికారి అబ్బాస్ అలీ, ఆబ్జర్వర్ సైదిరెడ్డి, ట్రైనింగ్ సెంటర్ ఇంఛార్జి వెంకట్రామ్, ఆర్పీ లు శ్యామ్ కుమార్, %దీ% వీరేశ్, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై రైతుల హర్షం

### మండల వ్యాప్తంగా కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**వలిగొండ, ఆగస్టు 4 (మనం న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ఆపద్బాంధవుడు అని వలిగొండ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ ఫమమ పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి లు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్ర రైతంగానికి లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుని రాజుని చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసంప్రవేశపెట్టిన పథకాల్ని దేశంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయలేదని అన్నారు. రైతులని అన్నివిధాలుగా ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అనిపేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్ సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కోనపురి కవిత, రైతు సమన్వయ సమితి కమిటీ చైర్మన్ పడమటి మమత నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రత్నయ్య, ఎమ్మె లింగస్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐటిపాముల ప్రభాకర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవల్లి శాంతి కుమార్, ఈతాప నరసింహ, పోలేపాక బిక్షపతి, సత్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పబ్బు స్వామి, కల్యూరి రాములు, శేట్టయ్య తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరెస్టయిన ఏఎన్ఎంలు



**పెన్‌పహాడ్, ఆగస్టు04(మనం న్యూస్):** కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు నిలపటానికి మా ప్రాణాలను ఎదురు వడ్డీ కష్టపడిన మాకు తెలంగాణ ప్రభుత్వం అరెస్టులను బహుమనంగా ఇచ్చిందని మండలంలోని సెకండ్ ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ చలో అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు గత 15 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న తమను ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా జులై26న ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని వారు తెలియజేశారు. ఆనోటిఫికేషన్‌లో కూడా గతంలో 2018లో నోటిఫికేషన్ విడుదల చేసినప్పుడు 30 మార్కులు వెయిటేజ్ ఇచ్చి అప్పుడు 20 మార్కులు వెయిటేజ్ ఇచ్చి ఇప్పుడు 20 మార్కులకు కుందించారన్నారు. వాస్తవానికి ఇప్పుడు 40 మార్కులు వేయిటేజీ ఇవ్వాల్సి ఉండగా సగానికి సగం కుదించటమేందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నోటిఫికేషన్ రద్దుతో పాటు రెండవ ఏఎన్ఎంలందరిని బేషరతుగా రెగ్యురేషన్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న తమను తెల్లవారుజామునే అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం దారుణమైన చర్యన్నారు. ఈకార్యక్రమంలో దుర్గ భవాని, జాన్సీ, అనుష, ప్రవళిక, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష.



**చింతపలి**

**ఆగస్టు 4( మనం న్యూస్) :** తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్షగా ఉపయోగపడతాయని ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు పై తల్లులకు అవగాహన సదస్సు శుక్రవారం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మురుపాలు తీసుకోవడం వల్ల మనసికంగా శక్తి పొందే అవకాశం ఉంటుందన్నారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంజలి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తడి-పొడి విధానంపై రైతులకు అవగాహన



జాజిరెడ్డిగూడెం, ఆగస్టు04(మనం న్యూస్): అధిక దిగుబడులు తడి, పొడి సాగు విధానంతో సాధ్యమవుతుందని సిపిఎక్స్ అసోసియేట్‌డే ఐస్ ప్రెసిడెంట్ ఎస్ నర్సింహారెడ్డి, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గౌస్మియలు అన్నారు. శుక్రవారం అర్వపల్లి మండల పరిధిలోని అడివెంల గ్రామంలో రైతులకు తడి, పొడి విధానంలో వరి సాగుపై కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకనందా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నీటి వినియోగం శాతం 17 నుండి 30వరకు తగ్గుతుందని అన్నారు. రైతులు కోఆర్డినేటర్లకు సహకరించి సాగు విధానాన్ని పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో స్వామి వివేకానంద, గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జీషాన్ అలి, పాండు, యాకూబ్‌నాయక్, పిట్టల జానయ్య, వివిధ మండలాల కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ




**పాలకీడు, ఆగస్టు4, మనంన్యూస్:** మండ పరిధిలోని ముసిఒడ్డు సింగారం ప్రాథమిక పాఠశాల నందు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులక శుక్రవారం నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... లయన్స్‌క్లబ్ నేరేడచర్ల ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని విద్యార్థులందరూ చక్కగా చదువుకుని ఉన్నతస్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కేవి సత్యనారాయణ, ఎంజీఎప్ కట్ట శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ చైర్మన్ బట్టు మధు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాలోత్ బాలునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోప, ఉపాధ్యాయులు యూసుప్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తు చివరి రోజు నేడే



**నడిగూడెం, ఆగస్టు04(మనం న్యూస్):** 6వ విడత రైతు బీమా పథకానికి దరఖాస్తు తేది నేటితో ముగుస్తుందని రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ. రాజగోపాల్ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్త పట్టాదారు పాసుపుస్తుకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం కలిగి ఇంత వరకు దరఖాస్తు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేది ఆగస్ట్ 5వరకు మాత్రమే ఉన్నందున రైతుల ఉపయోగించుకోవాలన్నారు. 2023 పట్టాదారు పాసుపుస్తకం, దరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్2023వ తేదీ పాస్‌బుక్ వచ్చిన రైతులు మాత్రమే అర్హులని తెలిపారు. కావాల్సిన పత్రాలు 1. దరఖాస్తు ఫాం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డ్, రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 18జూన్ 2023వ తేది వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్‌లైన్ పేపర్ 18 సంవత్సరాలు నండి 59 సంత్సరాల లోపు ఉండాలన్నారు. 14ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005తేది మద్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకి అర్హులని పూర్తి వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.